10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 13 | శుక్రవారము : నెల్లూరు : 14-11-41 | సంచిక 46

# హిందూ, మహమ్మదీయ గలాటా

## కత్తిపోట్లు - మరణాలు - ఇండ్లదహనాలు - లూటీలు - అరెస్టులు - కలెక్టర్లమార్పు.

—o—

★ మా ప్రత్యేక విలేఖరి ★

## 7 తేది:

### కత్తిపోటు - మరణము

సవాపేట మసీదువద్ద కాపురముంటున్న రొట్టెలమ్మకునే 40 సం॥ల వయస్సు గల షేకు యిబ్రాహీం అనే మహమ్మదీయుడు టవున్ బండావీధిలో తన భార్యాబిడ్డల వద్దకుపోయి మరురోజు దుకాణం పెడతానని భార్యబిడ్డలను రమ్మని చెప్పి సాయంత్రం 5 గం॥ లప్పుడు టవున్‌లో నుండి సవాలుపేటకు పోతుండగా సవాలుపేట పోలీసుస్టేషన్‌కు పడమర వకఫర్లాంగుదూరంలో కామిశెట్టి సుబ్బరాయుడుగారి ఇంటిసమీపంలో రోడ్డులో ఎవరో ఆ మహమ్మదీయుణ్ణి పొడిచినట్లున్నా, అప్పుడు దగ్గర ఎవరూ లేనట్లున్నా సోలుతూ, సోలుతూ 10 గజాలుపోయి పడిపోయినట్లున్నా, ఈ సంగతి సమీపంలో ఉండే పోలీసుస్టేషన్‌కు తెలిసి స్పెషల్ డ్యూటీలో ఉన్న పొదలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శేషా రామస్వామినాయుడుగారు ఆ పొడవబడిన మహమ్మదీయుణ్ణి లారీలో పెద్దఆసుపత్రికి తీసుకపోగా 10 నిమిషాల్లో చనిపోయినట్లు తెలిసినది. ఇతనివద్ద మరణవాఙ్మూలం తీసుకునే వ్యవధికూడా లేదట. ఈశవాన్ని మరుదినం సాయంత్రం మహమ్మదీయులు హాల్‌శాలనుండి జుమ్మామసీదువరకు ఉత్సవంతో తెచ్చి ఉత్తరక్రియలు చేసిరి.

ఇతనికి 6 గురు పిల్లలున్నారట. ఇందులో రెండుమాసాల బిడ్డకూడ ఉన్నది. ఇతను కసరత్ చేసిన వస్తాదిఅని అంటారు.

### ఇండ్లదహనం

తిరిప్ పేటలో కొట్టు ఆ మీ నా ముత్యాల సత్యనారాయణగారియిల్లు తగులపెట్ట బడింది. ఇది పేటసామానతో కట్టిన పూరియిల్లు. ఈఇంట్లో కాపురంలేరు. భయంతో యింతకుముందే కాళీచెయబడివుంది. మూడు నాలుగు వందలు నష్టం. ఈ సత్యనారాయణగారిని 26 దిః మహమ్మదీయులు కొట్టివున్నారుకూడ.

### జామీను పిటీషన్

ఖూనీ ప్రయత్నముకే 307 సె॥ మోపబడిన వైశ్యులు పెనుబోలు సుబ్బరామయ్య వగయిరా 6 మందిమీద జామీను పిటీషన్ జడ్జి తోసివేసెను. ప్రథమరిపోర్టులో పేరులేని అయితా హనుమంతుగారిని మాత్రం వదిలినారు.

### విడుదల

దువ్వూరు రామమూర్తి (హిందూమహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరి) వగయిరా 22 మందిని ఈదినం జామీనుమీద విడుదలజేసిరి. ఈముఠాలో ఇక 4 గురు మాత్రమే రిమేండులో నున్నారు.

6 గురు మహమ్మదీయులనుగూడ ఈదినం జామీనుపై విడుదలచేశారు.

★

## 8 తేది:

### కొట్లాట

బారకాసులో ఈదినం ఒక రిక్షాలాగే యూనాదివాణ్ణి మహమ్మదీయులు కొట్టినారట. బలమైన దెబ్బలు గావు.

### దహనం

మూలపేటలో కోర్టుజమాన్ జలీల్ అనే మహమ్మదీయునియిల్లు ఈదినం మధ్యాహ్నం కాలిపోయింది.

### పరిస్థితులు

నిన్న మహమ్మదీయుని హత్యతో ఈదినం టవునంతా భయకంపితంగావుంది. బారకాసు, డైక్సురోడ్డుగుండా హిందువులు నడవడంలేదు.

★

## 9 తేది:

### దహనం

ఈదినం మధ్యాహ్నం మూలపేటలో ఒక మహమ్మదీయుని పూరిల్లు తగులబడింది.

సుబేదారుపేట నుండి కబాడిపాళెం పోవుచోట ఒక మహమ్మదీయుని యిల్లు తగులబడగా ఆర్పిరి. నర్సాపురం పెంచలయ్యను అరెస్టు చేశారు.

ఈరాత్రి కరోడా వీధిలో వకఇల్లు, కుక్కలగుంటలో మరొకఇల్లు మహమ్మదీయులవి తగులబడినవి.

కాని ఎక్కడా కాపురం ఉంటున్న ఇండ్లు తగులబడడంలేదు. కాళీచేసిన యిండ్లే కాలుతున్నవి.

★

## 10 తేది:

### కత్తిపోటు - మరణం

నెల్లూరు పెద్దబజారుకు దక్షిణంగావుండే మార్కెట్టువద్ద షిర్డీసాహెబ్‌గోరీ సమీపంలో రోడ్డుమీద 11.30 గంటలప్పుడు సూరం సుబ్రహ్మణ్యం అనే 40 సం॥ల బ్రాహ్మణ్ణి ఎవరో మహమ్మదీయులు పొడవగా అప్పుడే చనిపోయినాడు. గుండెమీద, కడుపుమీద, ప్రక్కలో మూడు పోట్లున్నవి.

ఇతను వకీలు బి. రామస్వామయ్యగారి పైపిన్ని ముప్పిరాల చంద్రమౌళిగారికి పెదతల్లి కుమారుడు. కొంచెం ఎచ్చిపిచ్చిగా కూడా ఉండేదట. ఇతనికి భార్య ఎక్కడో జీవించిఉన్నదట. సంతానంలేదు.

ఈశవాన్ని పోస్టుమార్టం అయినతర్వాత 11 తేది వుదయం ఆసుపత్రియందే బంధువులు స్మశానముకు గొనిపోయి ఉత్తరక్రియలు జరిపిరి. శవమువెంట రావుబహద్దూరు సుబ్బారావు, వేమూరు లక్ష్మయ్యగారు మున్నగు హిందూమహాసభ తాలూకు పెద్దలుకూడా వచ్చారు.

### స్కూళ్లు

వి. ఆర్. కాలేజిమాత్రం ఉదయంపూట సాగుతున్నది. హైస్కూలుమాత్రం 10.30 గం॥నుండి 12.45 గం॥లవరకువుంది. తర్వాత ఈఅల్లరితో శెలవిచ్చారు.

మహమ్మదీయ ఉపాధ్యాయులను, ఆరోజున తోడుకపోవుటకు కారువచ్చి ఎక్కించుకపోవునప్పుడు పిల్లకాయలెవరో రాళ్లువేయడం, సరుదుబాటుచేయడం జరిగింది.

పి. ఎ. యం. హైస్కూలు ... దీని సమీపంలో ఈదినంఖూని జరిగినందున పిల్లలు భయభ్రాంతులై పరిగెత్తాపోవడంలేదు.

### దహనం

స్టోన్‌హౌసుపేట వవ్వలువీధిలో మహమ్మదీయులు కాళీచేసిన రెండు పూరిపాకలు ఈరాత్రి తగులబడెను. భట్వాడిపాళెంలో రెండుఇండ్లు కూడా తగులబడెను.

### రిక్షా

రిక్షావకటి సవాపేట గేటువద్దవుండగా సవాపేట పోలీసుస్టేషన్‌కు చేర్చబడెను. ఈ రిక్షా వాడిని చంపివుంటారనే దూమకు ఆబద్ధము. విచారించగా ఈరిక్షాలాగేవాడు అప్పుతప్పుడు దబ్బుతీసేసేదన్నీ, రిక్షాఎక్కడన్నా వదిలిపెట్టి వెళ్లేది కద్దట.

రిక్షా సబ్‌మేజిస్ట్రేటు కోర్టుకు స్వాధీనపెట్టబడెను. స్వంతదారు తనదని క్లయించేశాడు.

★

## 11 తేది:

### దహనం

మూలపేటలో రాజాగారివీధిమధ్యలో యర్రగడ్డల శిష్టిసాహెబ్ అనే మహమ్మదీయుని పూరియిల్లు పగలు 1 గం॥కు కాలింది. లారీసాయంలో పోలీసులు ఆర్పారు. అక్కడిపరిస్థితులు, ఆ సన్నివేశము చూస్తే అది హిందువులు నిప్పంటించారని చెప్పవీలులేదు.

ఈరాత్రి సవాలుపేటలో కాశీషా యిల్లు తగులబడింది. ఇంటిలో కాపురం ఎవ్వరో లేదిపోయినారు. ఈసందర్భంలో చుట్టుప్రక్కల హిందువులను 5 గురిని పట్టి తెచ్చి ఇద్దర్ని వదిలి ముగ్గుర్ని అరెస్టుచేశారు. హిందువుల వాదమేమిటంటే? ఇల్లు కాళీచేసి చాలారోజులైంది. ఇంట్లో సామానుకూడా 4 రోజులక్రిందట తీసుకపోయినారు. హిందువులు తగలబెట్టుటుంటే పాపమండగానే తగులబెట్టకుండా సామానంతా తీసుకపోయినతర్వాత తగులబెడతారా? కావున హిందువులను అరెస్టు చేయించడానికే మహమ్మదీయులే చేస్తున్నారంటారు.

### స్కూళ్లు

వి. ఆర్. కాలేజి ఉదయం ఉన్నది. హైస్కూలుకు యూరివంగూడా శెలవు.

మిషన్ హైస్కూలు మాత్రం 10 గం॥కుండి 2 గం॥వరకు జరుగుచున్నది. వి. ఆర్. కాలేజవద్దకు విద్యార్థులందరు 11 గం॥కు చేరితే పోలీసు సహాయంతో విద్యార్థులను మిషన్ హైస్కూలుకు తోడుక పోయేట్టున్నా, అట్లనే ఇల్లి తెచ్చి వదిలిపెట్టేటట్టు ఏర్పాటుచేశారు.

(కొనవ 3.వ పేజీలో)

# హిందూ, మహమ్మదీయ గలాటా

—●—

(మొదటి పేజీ కొరవ)

●

## టవునులో అరెస్టులు

నవాబుపేట స్టేషన్ ఇలాకా ఈ క్రిందివిధంగా అరెస్టులు జరిగెను.

| | |
|---|---|
| 7 తేది రాత్రి | 2 |
| 10 తేది ఉదయం | 3 |
| 11 తేది | 7 |
| కుల్లు | 12 |

వీరందరు హిందువులే వీరిని 151 సెక్షను క్రింద అరెస్టుచేసిరి. జామీనుకేసు పెట్టినరని తెలుస్తున్నది.

టౌను స్టేషన్ యిలాకా అరెస్టుఅయినవారు.

| హిందువులు | |
|---|---|
| 10 తేది కపాడిపాళెంవారు | 8 |
| మూలపేట | 1 |
| పత్తేఖాన్ పేట | 1 |
| 11 తేది అరెస్టు అయినవారు | 11 |
| **మహమ్మదీయులు** | |
| 10 తేది పురుషులు | 17 |
| స్త్రీ | 1 |
| కుల్లు హిందువులు | 21 |
| ,, మహమ్మదీయులు | 18 |
| వెరశి | 39 |
| నవాపేట యిలాకా | 21 |

పైన అరెస్టుఅయిన మహమ్మదీయుల్లో బక్కాతుల సాహెబ్ గూడా వున్నాడు. ఇతని వుంపుడు కత్తె కుప్పుల రాగమ్మనుకూడ, ఆమెవద్ద ఒకకత్తి (బిచువా) వుండగా అరెస్టు చేశారట. ఈమెగారిని గూమాకు అంటారు.

12 తేది మూలపేటలో మల్లంరాజు పెంచలయ్యా, తరుగు సుబ్బరాయుడుగార్ని అరెస్టు చేశారు.

### అరెస్టుచేసినవారి పేర్లు.

స్టోన్‌హౌసుపేట

1. దామూరు సుబ్బరామయ్య
2. సీతమ్మకొడుకు పెద్దోడు
3. కంపాలి రామయ్య
4. కనుపూరు సుబ్రహ్మణ్యం

చాకలివీధి

5. చల్లపల్లి వెంకటసుబ్బయ్య

కపాడిపాళెం

6. పాలగిరి కోటయ్య
7. అరవ కాశయ్య
8. అరవ శీరయ్య
9. అరవ దొరసామి
10. ఎద్దు చిన్నకోటయ్య
11. పుర్రి చెన్నయ్య
12. వారబాల పెద్దయ్య
13. అరవ పేరయ్య
14. రాయపు పుల్లయ్య
15. శేకబ్
16. అరవ ఆంథోని
17. మీదూరు సుబ్బయ్య
18. పాలగిరి చిన్నరామయ్య
19. ఎద్దు చిన్నయ్య
20. అరవ చినసామి
21. అరవ ఆశీసం

కామాటివీధి

22. వేలూరు మునుస్వామి (వీరిని వదిలారు)

సంతపేట

23. కొన్నలగడ్డ సుబ్బయ్య
24. తిరువెంగళం
25. పీలేరి పెంచెల్ రెడ్డి
26. కృష్ణయ్య

పత్తేఖాన్ పేట

27. అగ్నిహోత్రం వెంకయ్య
28. పాలపాటి చెంగల్ రాయుడు

మూలాపేట

29. తిరువత్తూరు ఆదిశేషయ్య
30. ఇసనాకల నాగయ్య
31. నెల్లూరు వీరయ్య
32. నెల్లూరు బుజ్జయ్య
33. తిమ్మసముద్రం పోలయ్య
34. మాగాటి సుబ్బయ్య
35. తరుగు నరసింహం

★

| | | |
|---|---|---|
| 13 తేదివరకు నెల్లూరు సబ్ జైలులోనున్న హిందువులు | | 34 |
| 12 తేది కోవూరుకు పంపగా అక్కడస్థలంలేక కావలికి పంపబడినవారు. | | 20 |
| | కుల్లు | 54 |

ఇప్పటివరకు అరెస్టుకుల్లు.

| | | |
|---|---|---|
| దశారా గలాటాలో అరెస్టు | | 108 |
| తర్వాత హిందూమహమ్మదీయ గలాటాలో 13 తేదివరకు అరెస్టు అయినవారు. | | 139 |
| | కుల్లు | 247 |

## 12 తేది:

### దహనం

ఈసాయంత్రం మూలాపేట సాల్టపోలీసు లైనుకు వుత్తరంగా ఒకయిల్లు తగులబడినది.

### బెయిల్

కొల్లా సత్యనారాయణ గుప్త గారిని జిల్లాజడ్జి ఈదినం బెయిల్ మీద విడుదలచేసిరి.

సుబేదారుపేటలో 9 తేది అరెస్టయిన నర్సాపురం పెంచెలయ్యను ఈదినం సబ్ మేజిస్ట్రేటు జామీనుమీద విడుదలచేయుటకు నిరాకరించెను.

టవునులో నిన్న మొన్న అరెస్టుచేయబడిన వారిలో ఈదినం 21 మంది హిందువులను డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుకోర్టుకు హాజరుపెట్టిరి. జామీనుకోరగా వీరికి 112 సెక్షన్ ప్రకారం నోటీసు జారీచేసినతర్వాతనిస్తారు. వీరందరు కావలి సబ్ జైలుకు మార్చబడిరి.

### రాళ్లు పడుట

రాత్రి 9, 10 గంటల మధ్య ముంగమూరివారి వీధిలో యం. వి. సుబ్బరావుగారి యింటిమీద, ప్రక్కగావున్న ఒకటి రెండు యిండ్లమీదకూడా రాళ్లు పడుటచే, దగ్గర పోలీసులు, ప్రజలు చేరినందున కొంత అలజడి గలిగిందని తెలుస్తున్నది.

★

## 13 తేది:

### దహనం

పత్తేఖాన్ పేట పాతరైలుకు ప్రక్క ఒక మహమ్మదీయు యిల్లు తగులబడినది. యింటి స్వంతదారు ఉదయం 8 గం॥కు ఆ యింటిలోని సామానంతా తీసుకపోయినాడనీ, ఉ॥ 8.45 గం॥కు యిల్లు తగులబడిందనీ తెలుస్తుంది. కావున యిది హిందువులు తగులబెట్టలేదని అందరు అభిప్రాయపడ్డారు.

ముత్యాలపాళెంలో ఈదినం ఒక హిందువుని యిల్లు తగలబడ్డది.



జెమినీవారి ప్రథమ తెలుగు టాకీ:-

“జీవన్ముక్తి”లో నటించిన యి. యస్. కమలకుమారి.

ఉబ్బసానికి

ఋషి ప్రసాదము.

ఈ గోసాయి చిట్కాతో శ్వాసకోశానికి సంబంధించిన సకల రోగములు నిముషాల మీద నివారణమగును. 15 రోజులకు మందు రు. 2-0-0.

ఆత్మానందాశ్రమం,

బుచ్చిరెడ్డిపాళెం - (వయా) నెల్లూరు.

### సభ కారుమీద

హిందూమహాసభవారు మూలపేటకు పోయి రావటంలో సి. ఏ. యం. హైస్కూలు వద్దకు వచ్చేటప్పటికి పెట్రోలు అయిపోగా దగ్గర ప్రక్కను మూలపేటకట్టు పెట్టుకొనిపోతుండగా బజారన్ వాలు ప్రారంభయిటయు యింతలో ప్రక్కను పాధ్యేటప్పటికి కారుమీద రాయి పడ్డాదట. ఈవిషయం మానవరింటుకు, కొత్త కలెక్టరుకు రిపోర్టు చేశారట.

### స్కూళ్లు

వి. ఆర్. కాలేజీ, హైస్కూలు, రెండూ యథావిధిగా జరిగినవి.

సి. ఏ. యం. హైస్కూలుమాత్రం పగలు 10 గం॥లనుండి 2 గం॥లవరకు జరిగింది. చిన్నపిల్లలకొరకై పిల్లలందరుచేరి పోలీసుహారాతో స్కూలుకు పోవడం, రావడం జరిగింది.

★

రాత్రి సుమారు 9 గంటలకు చిన్నబజారులో గుండాల సుబ్బారెడ్డి, మార్వాడీల షాపులమీద 20, 30 రాళ్లు గిడ్డంగివీధినుండి పడినవి. ప్రజలు పోలీసులు గుంపులుచేరిరి. తర్వాత ఏమీ జరగలేదు.

★

## 14 తేది:

ఈదినం జడివాన కురుస్తున్నది. ఇండ్లు తగులబెట్టినా తగులబడవు.

★

### లూటీలు - వివరములు

ముత్యాలపాళెం 26-10-41

ఉదయపురం అనంతయ్య యిల్లు 3 పుట్ల ధాన్యం, రు 240-0-0 లు, పాత్రసామానులు, గుడ్డలు వగైరా రు 29-0-0 లు మొత్తం 534-0-0 లు.

బొడ్డు ముత్తయ్యయిల్లు తంపరసామానులు, బెంచీలు, కుర్చీలు, వాయిద్య సామగ్రి వగైరా రు 40-0-0 లు.

అమ్మాయమ్మ యిల్లు: సామానులు, వస్త్రములు వగైరా రు 246-14-1

బొడ్డు నరసింహాలు: కొయ్యసామానులు, పాత్రసామానులు వగైరా రు 150-0-0 లు. తొక్కుడు హార్మోనియం రు 120 లు.

లూటీచేసినవారి పేర్లు, లూటీచేయగా చూచినవారి సాక్ష్యము వివరముగా తెలుపుచుండినను, పోలీసువారు ఏమిచర్యలు తీసుకుంటున్నారో తెలియుటలేదు.

★

చాకలివీధి కరామూరు కృష్ణయ్యయింట్లో సీసా, కమ్మలు, పాత్రసామాను వగైరా రు 40.

★

కుమ్మరవీధిలో ఒక గవళ్లవారియింట్లో రు 35 నగ్దు, 5 తూముల వడ్లు, పాత్రసామాను లూటీచేయబడినట్లు వార్త.

★

7-11-41 తేదిన మూలపేటలో రిటైర్డు తహశీల్దారు టి. సుబ్బరాయన్ గారి యింట్లో సుమారు రు 400-0-0 చోరీపోయింది.

### మోసపోవద్దు

హిందూమహాసభ తరఫున ఎవరో ఒకవ్యక్తి డబ్బు దండుకొంటున్నట్లు తెలియుచున్నది. కాబట్టి హిందూమహాసభవారి చేవ్రాలుగాని, ముద్రగాని లేనిచో ఎవ్వరును చందాలు యివ్వగూడదని సెక్రటరి కోరుతున్నాడు.

# అఖిలభారత కిసాన్ సభ

—※—

## పాకాలలో దిగ్విజయంగా జరుగుట

గత నెల 18, 19 తేదీలలో యీ సమావేశము చిత్తూరుజిల్లా పాకాలలో జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలనుండియును 21 మంది ప్రతినిధులు వచ్చిరి. శ్రీమతి భారతీదేవిరంగా, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఓబులురెడ్డి, తిమ్మారెడ్డి, రామిరెడ్డి వగైరాలు రెండురోజులు ముందు వచ్చినారు.

సభా సమావేశం 18 వ 2-30 గం॥లకు ఆంధ్ర క్యాంపులో ప్రారంభమైంది. యీ సమావేశానికి భారతీదేవి రంగాగారు అధ్యక్షత వహించిరి. సంవత్సర నివేదిక ఆమోదించిరి. రు 500 నిల్వ తేలింది. తమిళనాడు విషయంలో చాలా చర్చ జరిగి తుదకు తమిళనాడు సభ్యత్వమూ, సభ్యులనూ అంగీకరించారు. క్రొత్త సంవత్సర కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. స్వామి సహజానంద సరస్వతులువారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. వారు 3 మాసములలో కారాగారమునుండి విడుదల కాబడులోపల ఉపాధ్యక్షులు జగత్ సింగుగారు అధ్యక్షుని పనులు చూతురు. భారతీదేవి రంగాగారు కార్యదర్శిగ ఎన్నుకొనబడిరి.

జి. యల్. నారాయణ, మన్సూర్ హబీబ్, శీల చంద్రయాజీ, వాదవారామ్ గారలు సహాయ కార్యదర్శులుగను, ఆర్. నరసింహారెడ్డి కోశాధిపతిగను, 10 మంది కార్య సభ్యులుగను ఎన్నుకొనబడి ఇక 6 స్థానములు ఖాళీగా నుంచబడెను.

దివంగతులైన రైతునాయకులు, రవీంద్రుడు, శ్రీనివాసయ్యంగార్ల మరణమునకు సానుభూతి తెలిపిరి. తర్వాత రైతులపట్ల గవర్నమెంటువారు ప్రవేశపెట్టు నిర్బంధవిధానమును కఠినముగ నిరసించిరి. కిసాను సభలను 144 తో నిషేధించడము, రైతు నాయకుల కారాగృహములలో నుంచడం, డిటెంషనులు, ఇంటర్ని మెంట్లు, ఎక్సర్ని మెంట్లు, నిరసింపబడెను.

మహాత్ముని వ్యక్తి శాసనోల్లంఘనం ప్రజలందు నిరుత్సాహముకలిగించిందని విచారించుచూ గవర్నమెంటు ప్రయోగించు నిరంకుశ నిర్బంధములలో కాంగ్రెసు కల్పించుకోకపోవుట బూర్జువాలకు చేయూత యగుచున్నదనీ, రైతు కూలీ సంఘాలను కాంగ్రెసు పునరుజ్జీవింప చేయవలెనని కోరబడెను.

నాజీ జర్మనీ రష్యాపట్లగావించిన అక్రమాన్ని నిరసిస్తూ, సోవియట్టుల శౌర్యసాహసాలను మెచ్చుకుంటున్న భారతరైతాంగం, సోవియట్టుకు అండగనున్నదని తెలియజేసిరి.

రష్యాయుద్ధం తన ప్రజల సంరక్షణకని ఈ సంఘమువారు గుర్తిస్తూ రష్యాకు ఇండియా సాధ్యమైనంత సహాయం చేయవలసినట్లు తీర్మానించిరి. రష్యాకు మిత్రమండలి తగినంత సహాయమును పంపుచున్నట్లు నమ్మకము లేదని సంశయించిరి. ఈసమస్య విషయంలో కాంగ్రెసు పట్టిపట్టనట్లుండుట విచారకరమని సూచించిరి.

వ్యవసాయ పంటలధరల కంట్రోలు నిరసిస్తూ, పారిశ్రామిక వస్తువులకు గరిష్టధర, వ్యవసాయ పంటలకు కనిష్టధర, కూలీలకు అలవెన్సులు, కోరడమైనది.

వివిధ దేశాలలోను యుద్ధమును సాకుగాగొని విపరీతముగా లాభములు పొందుచు, కార్మికులకు గవర్నమెంటు సహాయపడక నిర్బంధించుట వల్ల ప్రపంచకూలీలు పడుకష్టముల పట్ల సాను

# రైతు పలుకులు

### కేసులు ఆపాలి:

కంభంతాలూకాలో సకాల వర్షాలు లేనందున ముంగారు పైరు పడలేదనీ, వేరుశనగకు ధర లేదనీ, కావున కిస్తులు మార్చివరకు అంటే పైరులు పండేవరకు ఆపవలె తాలూకా రైతుసంఘాధ్యక్షుడు ఎ. సుబ్బారెడ్డిగారు వ్రాయుచున్నారు.

★

### రిమిషన్ యివ్వాలె:

సత్తెనపల్లితాలూకాలో జొన్నపైరు అనావృష్టివలనకొంత, అతివృష్టివలనకొంత, నష్టమైంది. వేరుశనగ చెడిపోయింది. మిగిలిన పైర్లకు వర్షం లేక పండే చూపులేదు. కావున ఈఏడు రిమిషన్ యివ్వాలంటాడు దానుచర్ల వీరరాఘవయ్యగారు.

★

### దివి రైతుసంఘం:

దివితాలూకా రైతుసంఘ జనరల్ బాడీలో ఈనుబ్యాంకుమాతినసాగు లాంగులాండు ఏరియా క్రిందమార్చి నీరుఇవ్వమనీ, పంచాయితీ బిల్లుమాట కట్టిపెట్టమనీ, చల్లపల్లిపట్టా ట్రాన్సుఫర్లు గ్రామసంఘాలు తెలియజేయాలని తీర్మానించారు.

★

### బీడు రైతుదే:

తిరువూరు తా॥ రోలుపడి గ్రామంలోని పశువుల బీడు యసు 301 ను గూర్చి రైతు జమీందారులకు వివాదంజరిగి హైకోర్టువారు రైతుకే హక్కుని తీర్పుయిచ్చారు.

★

### పెదవల్లపూడి ప్రాజెక్టు:

కృష్ణా హైలెవల్ కాలువనీరు ఈ సంవత్సరం నవంబరు 10 న నేయిస్తారట. అందువల్ల జనపవిత్తులు చల్లుకొనే అవకాశం ఉండదు. కావున నవంబరు ఆఖరుకు నీళ్లు ఇవ్వాలని ఆందోళన చెయ్యాలెనని అన్నె సీతారామయ్యగారంటున్నారు.

★

### బుడమేటివరద:

బెజవాడతాలూకా రైతుసంఘంవారు బుడమేటిముంపు నష్టప్రదేశాల్లో సంచరించిరి. ఉప్పలూరు, బున్నేరు, ఎనికపాడు మున్నగు గ్రామాలు బుడమేటి వరదలవల్ల పూర్తి నష్టాన్ని పొందినవని దృఢపరుస్తు కిలారు శివరామకృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

★

### కర్నూలు రైతుసంఘం:

కర్నూలుజిల్లా రైతుసంఘమువారు 16-10-41 దిన సబ్ కలెక్టరువారి ఆఫీసుకువెళ్ళి మెమోరాండము దాఖలుచేసుకొనిరి. రైతులకు సాధ్యమైనంత సహాయము చేతుమని వాగ్దానము చేసిరి.


భూతి కనుపరచిరి తర్వాత అభినందనములు జరిగినవి. ఆహ్వానసంఘాధ్యక్షులు నిడమానూరు వెంకటరామానాయుడు గారుసభవారినిఅభినందిస్తూ, తాము తగినంత సౌకర్యము కలిగింపజాలనందుకు విచారించిరి. తర్వాత ఓబులురెడ్డి, తిమ్మారెడ్డి గారలు ఉపన్యసించిరి.

19 తేది సా॥ 8 గం॥కు కేంద్ర కిసాన్ కౌన్సిల్ జగత్ సింగ్ గారి అధ్యక్షతను జరిగినది.

—ఓ. వి.


# ఆకిటుకు

ఆనోట ఆనోట బహిర్గతమై
విశ్వాన్ని విశ్వసింప జేసింది




లోధ్ర - గర్భాశయరోగ నివారిణి

మునిపుంగవుని మహామహిమ.

# రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్ పిల్సు' అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, వీర్యము, నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్వీట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన తరులుగూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నాటికి నూరురెట్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవింపమొదలిడుడు. మందు సేవించుటకుముందు మీతూనిక చూచి తర్వాత వారమునాటి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు రెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల్ ప్రేమ విజృంభించుటకు యింతకంటె వేరెవ్వీలేవు.

30 దినాలు సీసా 5-0-0
15 దినాలు „ 3-0-0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు

అందమైన బ్లాకులు

ఆకర్షణీయంగా వుంటాయి

★

అఫ్టోన్, రంగు, లైన్, కావర్ బ్లాకులు, ఇల్లిడ్ సైన్ బోర్డులు, సినిమాస్లయిడ్లు, రబ్బరు స్టాంపులు, ఫోటో ఎన్లార్జిమెంట్లు చక్కగా అడిగిన సైజుకు అందజేయబడును.

నేడే ఆర్డరుయిచ్చి చూడండి.

ఆంధ్రా ప్రాసస్ స్టూడియో
77, సైంట్ జేవియర్ వీధి, జి. టి. మద్రాసు.

నెల్లూరు జిల్లా

## మహిళామహాసభ

11-11-41 తేది గూడూరులో
విజయవంతంగా జరిగింది.

అధ్యక్షులు - ఉపన్యాసకులు: శ్రీమతి సుమ్మిడిపల దుర్గాబాయమ్మగారు - యం. ఏ.

వెంకటగిరి మహారాణిగారు అధ్యక్షత వహిస్తారన్న ప్రకటన పొరపాటు. వారి యిలాకా ఒక రాణీగారు ఆహ్వానింపబడి - వారి తల్లిగారికి జబ్బుగానున్నందున రాలేదు. అందుచేత దుర్గాబాయమ్మగారే అధ్యక్షతకూడా నిర్వహించారు.

సభ రామకృష్ణహాలులో జరిగింది. స్త్రీలు తెప్పతిరునాళ్ళకువలె పాల్గొనిచ్చారు. చిన్న పెద్ద ముసలిముతక - అత్తలు-కోడళ్ళు అందరూవచ్చారు- వాళ్ళ వుత్సాహం చెప్పడానికి వీలుకాదు. ఆలస్యానికి ఆడవాళ్ళు కారణంఅనే మాటను రూపుమాపుతూ సభను నిశ్చితంగా అనుకున్న 2½ గం॥ కు వందేమాతరం - భారతభూమి మనదే కాని పాటలతో ప్రారంభించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి మెసర్సు జార్జి (అసిస్టాంటు ఇంజనీయరు సతీమణి) గారు తమ ఇంగ్లీషు వుపన్యాసమును సుభద్రమ్మగారి తెలుగు తర్జుమాలో ఇచ్చారు. దాని సారాంశం- నాకు తెలుగురాదు. మీలో చాలామందికి యింగ్లీషురాదు- పరదేశభాష ఇంగ్లీషులో మాట్లాడటం నామనస్సుకు యెంతోనొప్పిగా వున్నది. కాబట్టి హిందీలాంటి ఒక సామాన్యభాష మనకు వుండాలి. సభల్లోపెట్టి దాన్ని మనం ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.


తర్వాత నెల్లూరునుండి మతకలహ కల్లోల కరటాలమధ్యనుండి వుత్సాహంతో విచ్చేసిన ఆల్లాడి అన్నపూర్ణమ్మగారు సహజ మృదుమధుర వాణితో ఎన్నో ముఖ్యవిషయాలగూర్చి మాట్లాడిరి. కాని అవి స్త్రీల సహజగలభాలో లీనమైపోయినవి. వాటిలోనుండి అధ్యక్షురాలు ఒక విషయాన్ని ఏరి ప్రేక్షకులకు గట్టిగా వినిపించారు. అది ఆంధ్రదేశంలో స్త్రీలకు ప్రత్యేక కళాశాల ముఖ్యవసరమని.

మధ్యమధ్య అధ్యక్షులవారు ఎంతోసమర్థతతో గలభానుఅణుస్తువుండిరి. అల్లరి ఎక్కువైనపుడల్లా లోకాభిరామాయణనిమగ్న జనాన్ని మరోఆనంద ప్రపంచంలోకి ఈడ్చుకపోయే కోయిలకూకూలవలె - లీలావతిగారి సంగీతం ఆ గలభాను అణచివేస్తుండింది.

తర్వాత సుభద్రమ్మగారు - స్త్రీలకు ఉన్నత విద్య బొత్తిగాలేదు. అది ముఖ్యావసరం. కాబట్టి దానికొరకు స్త్రీలకు ప్రత్యేకకళాశాలను ఏర్పరచాలి అని అన్నపూర్ణమ్మగారి ముఖ్యఉద్దేశాన్ని బలపరుస్తూ మాట్లాడినారు.

ఆతర్వాత ఉదయామణిఅను విద్యార్థిని, స్కూళ్ళలో ఆడపిల్లలను మగపిల్లలు హీనంగాచూడటం - దానివల్ల క్లాసుల్లో ధైర్యంగా మెలిగి తమ సందేహాలను ఉపాధ్యాయులవల్ల నివర్తించుకోలేక పరీక్షల్లో నెగ్గలేకపోవడం - యిూచిక్కు ఎల్లాతీరుతుందని అధ్యక్షులవారిని అడుగుతూ మాట్లాడినారు.

తర్వాత వెంకృష్ణమ్మగారు గూడూరు బాలికలకు సంగీతజ్ఞానం బొత్తిగాలేదు. కాబట్టి జిల్లాబోర్డువారు మంచి సంగీత వుపాధ్యాయుణ్ణి మా బాలికా పాఠశాలకు ఇవ్వాలి అని కోరుతూ మాట్లాడినారు.




తర్వాత ఇంకా కొందరు అనేకవిషయాలమీద మాట్లాడినారు.

కడప అధ్యక్షులు దుర్గాబాయమ్మగారు తమ అధ్యక్ష ప్రారంభోపన్యాసాలను యేకంగా కలిపి యెంతో నిపుణతతో విశదంగా మాట్లాడినారు. అందులో ముఖ్యంగా మగవాళ్లు మనకు హక్కులివ్వడంలేదు. బానిసలుగా చూస్తారు. అంటూ హక్కులో హక్కులో అంటూ ఆగంచేస్తారు ఆడవాళ్ళు. కాని వాళ్లు యిచ్చేదేంది? మనం తీసికునేదేంది? వాటిని అమలుపెట్టేదేంది? అదిగాదు అసలుసంగతి. మగవాళ్ళు తమవిజ్ఞానాన్ని విశాలంచేసికున్నారు. అందుచేత వాళ్లు అవిజ్ఞాన కరదీపికతో నిర్భయంగా, స్వతంత్రంగా తిరుగగలుగుతున్నారు. వారిముందు మనం విద్యావిహీనులము. సంకుచిత విజ్ఞానంతో నిలువలేక పోతున్నాము. వారు మనకు యేదియివ్వరు? వాళ్లు నలుగురుగూడితే మంచివిషయాలు మాట్లాడుకుంటారు. మనంకూడితే అసహ్యపుమాటలే! మనబుద్ధి మాంద్యమే మనల నధోగతిపాలు చేస్తున్నది. కాబట్టి మనజ్ఞానాన్ని విస్తరింపచేసికోవాలి. అందులోనే మనహక్కులన్నీ యిమిడివున్నవి. బాలికలేచి అయ్యావార్నడిగి తనసందేహాన్ని యెందుకు తీర్చుకోగూడదు. అదే మనలో దుర్బలత్వం దాన్నిమనం చంపెయ్యాలి. ప్రతివిషయంలోను ధైర్యంగా ముందుకురకాలి. అదేనిజ స్వాతంత్ర్యం.

రెండోది: స్త్రీలకు భర్త బ్రతికుండగాగాని, భర్త చనిపోయినాగూడా యేదో ఒక్క విషయంలోతప్ప మిగతా యే సందర్భంలోగూడా భర్త ఆస్తుల్లో హక్కులేదు. భర్త బ్రతికుండగానే వారి ఆస్తిలో మనఅనుభవానికి హక్కుండాల. అలా చట్టాల్ని సవరింపచేయాలి.

మూడోది: బహు భార్యావివాహం యెంతమాత్రం పనికిరాదు. దీన్ని చట్టసహాయంతో రూపుమాపెయ్యాలి. అంటూ యింకా చాలా విషయాలు మాట్లాడినారు.

తర్వాత ఫోటో. ఆతర్వాత తియ్యటిసంగీతం. అంతా ఆనందంగా జరిగింది.

—మా విలేఖరి.

## పులివెందులతాలూకా ప్రథమరైతు కూలీ మహాసభ

16-11-41 తేది పెద్దజూటూరు

అధ్యక్షులు: శ్రీ రాటకొండ నరసింహారెడ్డిగారు, ఎం. ఏ. యల్ యల్. బి. ప్రారంభకులు: శ్రీ పి. తిమ్మారెడ్డిగారు బి, ఏ. అం॥ రా॥ రైతుసంఘాధ్యక్షుడు. పతాకోత్సవము: శ్రీ వై ఆదినారాయణరెడ్డిగారు బి. ఏ. జిల్లారైతు సంఘ ప్రధాన కార్యదర్శి.

వై. బి. కొండారెడ్డి,
ఆ॥ సం॥ కార్యదర్శి.
సుంకు రామసుబ్బయ్యశెట్టి,
ఆం॥ సంఘాధ్యక్షుడు.

## సుబాస్‌బాబు ఎచట నున్నాడు?

“కొంతకాలముగా సుభాసు చంద్రబోసు రోములోనో, బెర్లినులోనో ఉన్నాడనీ, జర్మనులు ఇండియామీద ఎత్తివచ్చుటకు సహాయపడడానికి పంచమదళ ప్రచారము చేయించుటకు జర్మను అక్సిసువారితో ఒడంబడిక చేసుకున్నాడనీ అచటచట వాడుతున్నారు. కరపత్రాలు కూడా అవిధంగానే కనబడ్డాయి. అందుచేత అతడు శత్రుదేశములో నున్నాడనుటకు సందేహములేదు. ఈదేశములో కనబడిన కరపత్రములే గవర్నమెంటుకుఆధారములు. అవి చాలా దీర్ఘములైనందున నిచట చదువుట సాధ్యము కాదు. మచ్చుకు:- ఇండియాలోతిరుగుబాటుకు సమయం వచ్చినది. బెర్లిను కాన్సరన్సులో సంధి కుదిరినది. విప్లవకారుడైన సుభాసు చంద్రబోసు అచటనుండెను. అతడు విరోధిదేశములోనున్నాడు. ఇండియాలోని విప్లవపక్షములతో సంబంధము కలిగియున్నాడు. తనచేతితో ఒక వాల్యూము ప్రకటించినాడు. విదేశప్రభుత్వములతో నతడు సంప్రదించుచున్నాడు. ఏవిధముగ సుభాస విదేశములకు వెళ్లగలిగినాడో చెప్ప సాధ్యముగాదు” అని హోం డిపార్టుమెంటు సెక్రెటరి ఇ. కాన్రన్ స్మిత్ గారు స్టేటుకౌన్సిలులో నొక ప్రశ్నకు జవాబుగా నుడివిరి.

Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Dandavari St, Nellore.